నమస్తే తెలంగాణ
మన పత్రిక మన ఆత్మగౌరవం

Date :- 04/03/2015 Page No:- 12

# ఇన్‌కాయిస్‌లో వినియోగదారుల వర్క్‌షాప్



వర్క్‌షాపును ప్రారంభిస్తున్న ఏకే.గుప్త

పేట్‌బషీరాబాద్, మార్చి 3 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం, ప్రగతినగర్ సరిహద్దులోని ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్(ఇన్‌కాయిస్)లో మంగళవారం వినియోగదారుల ఇంటరాక్షన్ వర్క్‌షాపు నిర్వహించారు. షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఏకే.గుప్త ముఖ్య అతిథిగా పాల్గొని వర్క్‌షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సముద్రంలో జరిగే విపత్తులు, జాలర్లకు అవసరమయ్యే సమాచారం, చేపల దొరికే ప్రదేశాలపై ఇలాంటి వర్క్‌షాపులను నిర్వహించడం సంతోషకరమన్నారు. అనంతరం సముద్రాన్వేషణకు ఇన్‌కాయిస్ ఆధ్వర్యంలో రూపొందించిన పలు నమూనాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కేంద్రం డైరెక్టర్ ఎస్ఎస్‌సీ షెనై, ఫిషర్స్ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ డైరెక్టర్ జనరల్ మీనాకుమారి, న్యాటికల్ చీఫ్ ఆఫీసర్ మాథూర్ పాల్గొన్నారు.